మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి ఇలాఖాలో..

## నిద్రావస్థలో జిల్లా ఆబ్కారి శాఖాధికారులు

**గద్వాల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర క్యాబినెట్‌లో సీనియర్ మంత్రి,అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు స్వంత ఇలాఖాలో అ శాఖ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో అబ్కారి శాఖ అధికారులు చాలా తక్కువగా ఉన్నారు. ఈ జిల్లా ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులకు అనుకోని ఉండగా ఇక్కడ నకిలీ మద్యం, కల్తీ మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే అధికారులు లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బల్గేర, నందిన్నె చెక్ పోస్టు, తుంగభద్ర, కృష్ణా నది తీర ప్రాంతాల, రాయచూరు, ఎర్రగేర, బుద్ద మొర్సు,యెమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ, నాగుల దీన్నే, ఐజ, భూంపురం గ్రామాలలో నకిలీ, కల్తీ మద్యం సరఫరా పెద్ద ఎత్తున్న జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కర్ణాటక నుండి కల్తీ, నక్లి మద్యం కొల్లాపూర్, వనపర్తి, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ అచ్చంపేటకు కు ఎక్కువ మొత్తం లో సరఫరా అవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా ఇక్కడ ఈ ఎస్ గా పనిచేస్తున్న అరున్ కుమార్ ను స్థానిక అధికార పార్టీ నాయకులు మంత్రి జూపల్లి పై వత్తిడి తెచ్చి ఆయనను బదిలీ చేయించారు. ఈ జిల్లా ఇంచార్జి ఈ ఎస్ గా మహబూబ్‌నగర్ జిల్లా కు చెందిన అబ్కారి శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి కి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ జిల్లా ఈ ఎస్ గా ఉన్న అరున్ కుమార్ బదిలీ అయి నెలలు కావస్తున్న ఆయన బోర్డు ఇంకా మార్చలేదు. ఈ కార్యాలయంలో పాత ఈ ఎస్ నేమ్ ప్లేట్ మార్చి కొత్త ఈ ఎస్ నేమ్ ప్లేట్ మార్చ లేదంటే అబ్కారి శాఖ అధికారుల పని తీరు ఎంత చక్కగా ఉందో ఇట్టే తెలిసి పోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ ఎస్ తో పాటు కార్యాలయ సిబ్బంది ఎవరు కూడా విధులకు రారని ఈ నేమ్ ప్లేట్ తోనే తెలుస్తుందని పలువురు ఇతర శాఖల అధికారులు అంటున్నారు. ఇద్దరు మహిళా సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మంత్రి జూపల్లి కృష్ణారావు జోగులాంబ గద్వాల జిల్లా అబ్కారి శాఖ సిబ్బంది పని తీరు పై సమీక్ష చేయాలని పలువురు శాఖాధికారులు అంటున్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు కలెక్టరేట్ భవనంలో ఉన్న 65 శాఖల సిబ్బంది సక్రమంగా విధులకు వస్తున్నారా, లేదా అనే అంశం పై సమీక్ష చేయాలని, కార్యాలయాలకు వెళ్లి తనిఖీలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని శాఖల అధికారులు ప్రజావానికి కూడా దుమ్మా కొడుతున్నారని, మరికొందరు నిద్రపోవడం, సెల్ ఫోన్లు చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.




బదిలీ అయినా మారని ఆబ్కారి ఈ ఎస్ అరుణ్ కుమార్ నేమ్ ప్లేట్

## కార్పొరేషన్‌గా మహబూబ్‌నగర్ : ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 15 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్పొరేషన్ గా మహబూబ్‌నగర్ అప్ గ్రేడ్ కాబోతుంది అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యలు ఎక్కడ ఉన్న అక్కడ చేరుకొని, వాటి సమస్యల పరిష్కారానికి తామంతా ఏకమై కృషి చేస్తామని, అందులో భాగంగానే మొన్న ప్రభుత్వ బిఈడి కళాశాలలో విద్యార్థులకు అత్యవసరమైన శౌచాలయాలను ఏర్పాటు చేయుటకు తమ నాయకులు అందరం కలిసి ఫండ్ ఏర్పాటు చేసి నిర్మాణ ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు.రాజకీయం అంటే సేవ చేయడం, ప్రజల్లో మమేకమై వారి సమస్యల్ని పరిష్కరించడం అని నాడు మహాత్మాగాంధీ చెప్పారని, కానీ, గత పది సంవత్సరాలుగా భయపెట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం, దౌర్జన్యం చేయడం, జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రతి ఆదివారం తప్పనిసరిగా ఏదైనా ప్రభుత్వ కళాశాల, పాఠశాల, ఆఫీస్‌లలో మేము శ్రమదానం చేసి,వీలైనంత వరకు సమస్యలు పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ పురపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో మా మున్సిపల్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముడా చైర్మన్ లు తిరిగి ప్రజలనుంచి సమస్యలు తెలుసుకొంటారని, ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ చేయుటకు విధివిధానాలను తయారు చేస్తున్నారని, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ గా మారితే అదనపు నిధులు వస్తాయని, కేంద్రం నుంచి కూడా నిధులు తెచ్చేందుకు బిజేపి నాయకులను కూడా సంప్రదించి అధిక సంఖ్యలో నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తానని ఆయన చెప్పారు. నేను పట్టణం లోని చాలా మందిని కూడా సంప్రదించానని ఆయన చెప్పారు. నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత స్వేచ్ఛా వాతావరణంలో తొలిసారిగా అధికారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా వారి పనులు వారు నిర్వహించుకోవడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,సిజె బెనహర్,ఫయాజ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## మొదటిరోజు ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్ష

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పెపర్ 1, మధ్యాహ్నం పేపర్ 2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన 32 పరీక్ష కేంద్రాలను అధికారులు సందర్శించి, గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షణ కొనసాగించారని తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను అధికారులు పర్యవేక్షణ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 32 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 9731 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ 1 కు ఉదయం 4772 మంది హాజరయ్యారన్నారు. 4959 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని, 49శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం జరిగిన 2 పేపరుకు 4755 మంది అభ్యర్థులు హాజరు కాగా 4976 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని వివరించారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.



కలెక్టర్ బదావత్ సంతోష్

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల , డిసెంబరు 15 ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2, పరీక్షల నేపథ్యంలో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2, పరీక్షల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి నేడు నిర్వహించే ప్రజావాణికి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.



జిల్లా కలెక్టర్ సంతోష్

## మొదటి రోజు గ్రూప్-2

# పరీక్షలు ప్రశాంతం

- 54 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్2 పేపర్ 1 పరీక్ష
- 20,584 అభ్యర్థులకు గాను 10204 మంది గైర్హాజరు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం దేవరకద్ర మండలం చౌదరపల్లె లోని శ్రీ విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మహబూబ్‌నగర్ పట్టణంలో మహబూబ్‌నగర్ హైస్కూల్, సంస్కార్ విద్యాలయ, బ్రైట్ గ్రామర్ స్కూల్, మధ్యాహ్నం సెషన్ లో మహబూబ్ నగర్ పట్టణం తక్షశిల హైస్కూల్, రెయిన్‌బో స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. ఆదివారం రోజు ఉదయం జరిగిన గ్రూప్2 పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 54 పరీక్ష కేంద్రాల్లో 20584 అభ్యర్థులకు గాను (10380)మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, 10204 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం జరిగిన పేపర్2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్షకు అభ్యర్థుల 20584 మందికిగాను 10,314 మంది అభ్యర్థులు హాజరయ్యారని,10270 మంది గైర్హాజరు అయ్యారని జిల్లా కలెక్టర్ తెలిపారు.



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పి

**గద్వాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాల, నవోదయ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి. యం.సంతోష్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం సెక్షన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8,722 మంది అభ్యర్థులకు గాను, ఉదయం సెక్షన్ లో 49.48 శాతం మధ్యాహ్నం సెక్షన్ లో 49.04 శాతం అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెక్షన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.



గ్రూప్-2సెంటర్ ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

## 51.4 శాతం హాజరు నమోదు

అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో మొదటిరోజు గ్రూప్-2 పేపర్ 1,2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తెలిపారు. వనపర్తి పట్టణంలోని అనూస్ అకాడమీ స్కూల్లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల్లో మొదటి రోజు ఆదివారం ఉదయం పెపర్1,మధ్యాహ్నం పేపర్2 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి పరీక్షలను పర్యవేక్షించారు. జిల్లాలోని 31 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8569 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా పేపర్ 1 కు ఉదయం 4408 మంది హాజరయ్యారన్నారు. 4161 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని, 51.4 శాతం హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు. మధ్యాహ్నం జరిగిన రెండవ పేపరు 4381 మంది అభ్యర్థులు హాజరు కాగా 4188 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. మొత్తంగా జిల్లాలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలియజేశారు.



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

## గ్రూప్2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** నారాయణ పేటజిల్లా కేంద్రంలోని గ్రూప్2 పరీక్షా కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.పట్టణంలోని బ్రిలియంట్, శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్షా సరళిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కేంద్రాలలో ఆదివారం నాటి పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంతమంది గైర్హాజరు అయ్యారని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహణ గదులను, వైద్య, ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. అయితే శిశు మందిర్ పాఠశాల కేంద్రంలో ఓ అంధత్వ అభ్యర్థి సహాయకురాలి సహాయంతో పరీక్ష రాస్తుండటాన్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు ( ఓఎంఆర్) పత్రాలను ఎలా తీసుకువెళ్తారని, రూట్ అధికారి ఎవరు అని ఆ కేంద్ర అధికారిని అడిగి తెలుసుకున్నారు.

## పార పట్టి..చెత్త ఎత్తి..

స్వచ్ఛందంగా శ్రమదానం చేసిన ఎమ్మెల్యే యెన్నం

రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తాం..

**మహబూబ్‌గర్ బ్యూరో, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మేము పాల కులం కాదు సేవకులం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల లో జరిగిన శ్రమదానం కార్యక్రమం లో ఆయన పాల్గొని, శ్రమదానం చేశారు. నాయకులను కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. పార పట్టి చెత్తను తొలగించారు. జేసిబి నడిపి పనికిరాని చెట్లను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిన్న రాష్ట్ర వ్యాప్తంగా డైట్ నూతన మెనూ ఆవిష్కరణలో భాగంగా రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ కళాశాల మైదానంలో సాయంత్రం సమయంలో విషసర్పాలు, అడవి పందులు



శమదానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

- మిగతా4లో..

## ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం మెరుగైన వసతులు

పార్లమెంటు సభ్యుడు మల్లు రవి

వనపర్తిలో రూ.150కోట్లతో ఇంటర్నేషనల్ సమీకృత భవనం : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 15 ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాలు, హాస్టల్స్ లోని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని మర్రికుంట కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మేము చదువుకున్న రోజుల్లో హాస్టల్స్‌లో సరైన వసతులు ఉండేవి కావని, ప్రస్తుతం ప్రభుత్వ వసతిగృహాలు, హాస్టల్స్‌లో పేద తరగతి విద్యార్థిని, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, కేజీబీవిల్లో కూడా పెంచేందుకు కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామన్నారు. ప్రతి ఏటా పార్లమెంటు సభ్యులకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ పరిధిలో నియోజకవర్గాలలో ఖర్చు పెట్టడానికి రూ.5 కోట్లు ఇస్తుందని, వాటిని ప్రభుత్వ వసతి గృహాలతో పాటు హాస్టల్స్ లో సమస్యల పరిష్కారం కోసం ఖర్చు పెడతానని తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఉన్న జిల్లాల కలెక్టర్లు హాస్టల్స్ తో పాటు, కేజీబీవీలో ఉన్న సమస్యలను తెలుసుకోవాలని ఇప్పటికే సూచించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ సమీకృత భవనం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. దాదాపు 25 ఎకరాలలో రూ.150 కోట్లతో అన్ని వసతులతో ఈ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పులు చేసిన, ప్రతి నెల ఆ అప్పులకు కోట్లలో వడ్డీ కడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు, విద్యార్థినిలు ఉన్నత చదువులు

- మిగతా4లో..

## వైభవంగా చిన్నరాజమూర్ అంజయేయస్వామి ప్రభోత్సవం

- రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి
- అశ్వవాహనంపై ఊరేగిన స్వామివారు
- తరలివస్తున్న వేలాది భక్తులు
- భక్తులతో కిక్కిరిసిపోతున్న చిన్నరాజమూర్
- ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే దంపతులు

**దేవరకద్ర,డిసెంబరు15 ప్రభాతవార్త:**జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి ప్రభోత్సవ పూజా కార్యక్రమాన్నిఅంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవానికి ఓ రోజు ముందు ఈ ప్రభోత్సవాన్ని నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ పవిత్ర ప్రభోత్సవం కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ నెల 13 నుండి స్వామి వారి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో వైభవపేతంగా ప్రతి రోజు పలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే స్వామివారికి పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి ఉత్సవవిగ్రహాన్ని అశ్వవాహనసేవపై తీసుకొని దేవస్థానం చుట్టూ ఊరేగించారు. పురోహితుల వేధమంత్రాలు, సన్నాయివాయిద్యాలు,భక్తుల హరినామశ్చరణల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది.

**ఘనంగా ప్రభోత్సవం..** ప్రభోత్సవం సందర్భంగా స్వామి వారిని ప్రభవాహనం పై ఊరేగించారు. దేవస్తానం ఆవరణలో వేదమంత్రోశ్చరనల మధ్య ఆ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి ప్రభోత్సవానికి వివిద ప్రాంతాలనుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రభ వాహనాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. ప్రభోత్సవం అనంతరం స్వామి వారిని మళ్లీ ఆశ్వవాహనం పై దేవస్థానంలోకి స్వామి వారిని తీసుకెళ్ళి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. అలాగే గరుడవాహనసేవతో పాటు మహాలంకరణ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో కన్నులపండువలా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్,వంశపారంపర్య ధర్మకర్త రాఘవేంద్రచారి,ఈఓ కవిత,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారి ప్రభోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

**రథోత్సవానికి ఊర్పాట్లు పూర్తి..** దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా స్వామి వారి సన్నిదిలో ఉత్సవాల సందర్భంగా సోమవారం తెల్లవారుజామున జరిగే స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. దీనికి గాను స్వామివారి రథానికి రంగులు వేసి ముస్తాబుచేశారు.దీనికి గాను దేవస్థానం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన ఈ పవిత్ర కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు. ఈ సందర్భంగా స్వామి వారిని రథంపై అశేష జనావళి తిలకిస్తుండగా ఊరేగిస్తారు. అలాగే మహాలంకరణ,గజవాహనసేవ,పంచామృతాభిషేకం,వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పంచామృతాభిషేకం,మహాలంకరణ,గరుఢవాహనసేవ,వివిద సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.అంతేగాకుండా స్వామివారికి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈసందర్భంగా దేవస్తానాన్ని వివిద రంగురంగుల బల్బులతో శోభాయమానంగా అలంకరించారు.

**ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే దంపతులు**

దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.పూలమాలలు వేసి సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు అంజిలరెడ్డి,రాఘవేంద్రరెడ్డి,దేవస్తానం చైర్మెన్ రాఘవేంద్రచారి, ఈఓ కవిత,నాయకులు గోవర్ధన్‌రెడ్డి,హన్మంత్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి,ఆదిహన్మంత్‌రెడ్డి,చిన్నరాజమూర్ గోపాల్,జవహర్,వేణుగోపాల్‌రెడ్డి,రాంపండులతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్**

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త :** త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటి అత్యధిక స్థానాలు గెలవాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం. శ్రీనివాస్ సాగర్ పిలుపునిచ్చారు. బీసీ సమాజ్ దేవరకద్ర కమిటీ ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలో బిసికులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌సాగర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న శ్రీనివాస్ సాగర్

మన ఓటు మనమే వేసుకొని స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్తులో జరగబోయే ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో మనమే కీలకం కావాలన్నారు. బీసీ విద్యార్థులను నిరుద్యోగులుగా మార్చుతున్న ఈడబ్ల్యూఎస్ జీవో 29లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో అత్యధికంగా బీసీలు ఉన్నారు. కాబట్టి భవిష్యత్తులో దేవరకద్ర ఎమ్మెల్యేగా బీసీలే గెలుపు పొందుతారని శ్రీనివాస్‌సాగర్ ఆశాభావం వ్యక్తపరిచారు. బీసీ నాయకుడు గొల్ల ఆంజనేయులు ప్రసంగిస్తూ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలందరూ ఐక్యమత్యంతో పోరాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులతో పాటు బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ శేఖర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, నాయకులు జహంగీర్, గోపాల్ సాగర్, మాజీ ఎంపీటీసీ కిష్టన్న, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, చందు గౌడ్, కావలి శేఖర్, శ్రీనివాసులు యాదవ్, శాలివాహన సంఘం మండలధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

**పూజలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**కొత్తకోట డిసెంబరు 25 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీలోని దత్తాత్రేయ దేవాలయంలో ఆదివారం దత్తాత్రేయ జయంతి సందర్బంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యతితులుగా హాజరయ్యారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి మూర్తులకు పరిమళ పుష్ప



కొత్తకోటలో దత్తాత్రేయ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

అర్చన, అభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, దత్తాత్రేయ గుడి ధర్మకర్త భీమ వెంకటరమణ, ఆర్యవైశ్య సభ్యులు గుంత రమణ, చంద్రకాంత్, కురుమూర్తి దేవస్థాన పాలకమండలి సభ్యులు బాదం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, చర్లపల్లి శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, మాసన్న, మోహన్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, అంజన్న యాదవ్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి

**హెడ్మాస్టర్స్ సంఘం అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి**

**గద్వాల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆరవ రోజు ఆదివారం నిరవధిక సమ్మె కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ మొదట ఐక్యంగా ఉండాలన్నారు. ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే కచ్చితంగా సఫలీకృతం అవుతారన్నారు.మా రాష్ట్ర సంఘంకు మీ యొక్క సమస్యలను తెలియజేసి మీ





దీక్షలో పాల్గొన్న మహిళా ఉద్యోగాలు

సమస్యలను పరిష్కారం అయ్యేవరకు జిల్లా, రాష్ట్ర శాఖ మీతో పాటు ఉంటుందని తెలియజేసారు. మా అందరిలో మనోధర్యాన్ని నింపి, విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క పాత్రను వివరించడం జరిగింది. వారీ సంఘం తరఫున సమగ్ర శిక్ష ఉద్యోగులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల తరఫున జోగులాంబ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘానికి హృదయ పూర్వక అభివందనాలు తెలిపారు.

## మెప్మా అర్పిలను అరెస్ట్ చేయడాన్ని ఖండించిన హాజీరా బేగం

**గద్వాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను ప్రతి నిత్యం ప్రజల్లోకి తీసుకువెల్లె తమకు గత 7 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని గద్వాలకు చెందిన ఆర్పీ హాజీరా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలనీ హైదరాబాద్‌కు పోతే మహిళలు అని చూడాకుండా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని హాజీరా బేగం ఖండించారు.మాకు అన్యాయం చేసే 164జిఓను వెంటనే రద్దు చేయా





హైదరాబాద్ లో అరెస్టైన పొదుపు సంఘం ఆర్పీలు

లని ఆమే డిమాండ్ చేశారు. ప్రెసిడెంట్ సునీత, సౌజన్య జయలక్ష్మి, గద్వాల్ డిస్ట్రిక్ట్ నుండి 20 మంది హైదరాబాదులో మెహిదీపట్నం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో అరెస్ట్ అయినట్టు ఆమే తెలిపారు. మహిళా పొదుపు సంఘం ఆర్పీలు అరెస్ట్ అయినా వారిలో ఉన్నారు.

## అక్రమంగా రాష్ట్రంలోకి తరలిస్తున్న ధాన్యం లారీలు సీజ్

**కృష్ణ,డిసెంబరు 15 ప్రభాతవార్త :** కర్ణాటక నుంచి ఇలాంటి ఆధారాలు, అనుమతి లేకుండాగా రాష్ట్రానికి తరలిస్తున్న వరి ధాన్యం లారీలను సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి గురురాజ రావు తెలిపారు. నారాయణపేట జిల్లా క్రిష్ణా మండల పరిధిలోని కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ఉన్న చేగుంట గ్రామం వద్ద జాతీయ రహదారి 150 పక్కన ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి 2:30 గంటలకు రాష్ట్రంలోకి వస్తున్న 6 వరి ధాన్యపు



పోలీసులు సీజ్ చేసిన లారీలు

లారీలను చెక్ పోస్టు అధికారులు చెక్ చేసి, ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కృష్ణ పోలీస్ స్టేషన్‌కు తరలించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ గురురాజరావు ఆదివారం పరిశీలించగా, 6 లారీలలో దాదాపుగా 2 వేల 430 బస్తాల ధాన్యానికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## నూతన సహకార సంఘ భవన సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**బాలానగర్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘ భవన సముదాయాన్ని ఆది వారం మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీ న్ కుమార్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వచ్చే బడ్జెట్లో తమ కేటాయించిన నిధుల నుంచి బాలానగర్ వ్యవసాయ సహకార సంఘం



భవన సముదాయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పార్టీల కతీతంగా అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామనుకునే మనస్తత్వం కలిగిన ఎమ్మెల్యే ఉండడం మన అదృష్టం అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ. త్వరలో బాలానగర్ మండలాన్ని మున్సిపాలిటీ చేసి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. పార్టీలకతీతంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నిధులతో బాలానగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ అశ్విని, ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, భుజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు దీవెనలు అందరికి ఉండాలి

**కొత్తకోట డిసెంబరు 15 ప్రభాతవార్త :** యేసుక్రీస్తు దీవెనలు మనందరికీ ఉండాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంబి చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని సాయిచంద్, వనపర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25 న జరగనున్న క్రిస్మస్ పండగ అందరు సుఖసంతోషాలతో జరుకోవాలని కోరారు. మీ అందరి ఆశీర్వాదం వల్ల నాకు అవకాశం కల్పించారు. తప్పకుండ మీకు మీ చర్చికి అండగా ఉంటా నా వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. అదేవిధంగా మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యేసుప్రభు కరుణమూర్తి అయన త్యాగం ఏ నరుడు ఏ దేవుడు చేయలేదని అందరికి అయన ఒక గొప్ప మార్గదర్శి అని అన్నారు. నేను కూడా బైబిల్ మొత్తం చదివానని అందులో చాలా విషయాలు నన్ను ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ప్రేమ, దయ, కరుణ ఇవన్నీ క్రీస్తులో ఉన్నాయని తెలుసుకున్న అని అన్నారు. కులమతాలు అనేవి మనషులను దగ్గర చేస్తుందని క్రైస్తవులు మాత్రం అందరి క్షేమం కోరుతూ



కొత్తకోటలో మినీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ప్రార్థన చేస్తారని తెలిపారు. ఈ చర్చి అభివృద్ధి విషయంలో మొదట నా వంతు సాయం ఉందని ఆ తర్వాత అందరు సహకారం అందించారని గుర్తు చేశారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మిషేక్ సంఘ సభ్యులను తీసుకోని నా దగ్గరకు వచ్చాడని సంఘ అభివృద్ధికి నిధులు కావాలని అడిగినప్పుడు వెంటనే నిధులు ఇచ్చానని గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ సైమన్, సంఘ చైర్మన్ కృపయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని, మార్కెట్ కమిటీ

### కొత్తకోట ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే జియంఆర్, మాజీ ఎమ్మెల్యే రావుల



కొత్తకోటలో మాజీ ఎమ్మెల్యే రావులను శాలువాతో సన్మానిస్తున్న సంఘ సభ్యులు

చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయజ్, కృష్ణారెడ్డి, చర్లపల్లి శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ లు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ సర్పంచ్ చెన్నకేశవ రెడ్డి, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్ రెడ్డి, ఖాజామైనొద్దీన్, నాగన్న,కో ఆప్షన్ సభ్యులు మిషేక్, సుభాష్, సంఘ సభ్యులు నిక్సన్, రాజు, గాడిల ప్రశాంత్, కర్ణకుమార్, ప్రసాద్, రాజు, ఆనంద్, అయ్యన్న, శ్యాం, కిరణ్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో వైభవంగా అంజన్న రథోత్సవం

### - ముగిసిన ఆంజనేయస్వామి ఉత్సవాలు

### - అలంకరణలో స్వామివారి దర్శనం

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్రలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామివారి ఉత్సవాలను పట్టణప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామివారి ఉత్సవాలలో భాగంగా ఈ పవిత్ర ప్రధాన ఘట్టమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూలవిగ్రహాన్ని శోభాయమానంగా అలంకరించి రథ ం పై పట్టణ పురవీధుల గూండా ఊరేగించారు. పురోహితుల వేధమం త్రాలు,సన్నాయివాయిద్యాలు,భక్తుల హరినిమశ్చరణల మద్య ఈ రథం ముందుకు కదిలింది. పట్టణంలోని వివిధ కూడళ్ళ వద్ద భక్తు లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నీరాజనాలు పలికా రు. ఈ సందర్భంగా



రథంపై స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకులు

స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీప డ్డారు. అనంతరం మళ్లీ స్వామి వారిని దేవస్థానంలోకి తీసుకవచ్చి పూజలు నిర్వహించారు. దేవస్థానంలో వేదమంత్రోశ్చరనల మధ్య ఆ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాల తో సర్వాంగ సుంధరంగా అలంకరించారు. దీంతో అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని కూడ రకరకాలపూలు,వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబుచేసి అలంకరించారు. అలాగే స్వామి వారికి పూజారులు శ్రీనివాసచారి,ప్రాణేశ్‌చారి,సంజీవచారిల అధ్వ ర్యంలో అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారికి వివిధ పూజలు నిర్వహించారు.

# గద్వాలలో నూతన కోర్టు సముదాయాలకు త్వరలో భూమి పూజ

**నిర్మాణ స్థలంను పరిశీలించిన గద్వాల ఎమ్మెల్యే, న్యాయవాదులు**

**గద్వాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** గద్వాల, కర్నూలు రోడ్డు లో నూతన కోర్టు నిర్మాణం కోసం స్థలాన్ని ఆదివారం ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, బార్ అసోసిషన్ అధ్యక్షులు, రఘు రామి రెడ్డి,కార్యదర్శి షఫీఉల్లా, న్యాయవాదులు మనోహర్, శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, మంజూరు, పటేల్ ప్రభాఖర్ రెడ్డి, మన్సుర్ తదితరులు పరిశీలన చేశారు. కోర్ట్‌కు అనువైన స్థలంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, న్యాయవాదులు నిర్ధారణకు వచ్చారు. అసలు గత ప్రభుత్వంలో కేటాయించిన స్థలం విషయంలో ఎవరికీ స్వార్థ ప్రయోజనాలు లేవన్నారు. ఇలా ఎన్నో అనుమానాలకు ,వివాదాలను జిల్లా కలెక్టర్ తో చర్చించిన పిదప ఎమ్మెల్యే, న్యాయవాదులు తెరదించారు. గతంలో గద్వాల న్యాయవాద సంఘం ఏకగ్రీవంగా నిలిచి స్థల ఎంపిక విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని సముచితమైన అని



కోర్టు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, న్యాయవాదులు

స్వాగతించింది.పలు ప్రాంతాల న్యాయవాదులు ,పలువురు జడ్జి లు,ప్రజాసంఘాలు కూడా ఈ స్థల ఎంపిక విషయంలో సంతోషం వ్యక్తంచేశారు. ఎన్నో ప్రశ్నలకు,అనుమానాలకు సమాధానలతో జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్, గద్వాల న్యాయవాదులతో చర్చించి అందరి ఆమోదం తో అనంతరం స్థలాన్ని ఫైనల్ చేసినట్టు మెజారిటీ న్యాయవాదులు అంటున్నారు. వాస్తవానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఉన్న అలంపూర్ ప్రాంతానికి, జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న ప్రభుత్వ భూమిని నూతన కోర్టు సముదాయాల కోసం ప్రభుత్వం గుర్తించి అందుకు 91 కోట్లు, 15 ఎకరాలు కేటాయింపులు జరిపారు. అంతే కాక అదనంగా న్యాయవాదులకు న్యాయవాదుల హౌసింగ్ సొసైటీ ద్వారా 10 ఎకరాలు భూమి జిల్లా కలెక్టర్ ద్వారా పూర్తి రక్షణ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ ప్రాంతాలకు ఈ స్థలం అనువుగా ఉందన్నారు. జాతీయ రహదారి దగ్గరగా ఉండడం వల్ల బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి అనువుగా ఉందన్నారు చేనేత పార్క్, ప్రతిపాదిత పోలీసు ట్రైనింగ్ సెంటర్, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ ప్రతిపాదిత స్థలం పక్కనే ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ న్యాయ కళాశాల, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసినా సరిపడినంత స్థలం అందుబాటులో ఉండద న్నారు. గద్వాల జిల్లాలో ప్రధాన రహదారి పక్కన ,పలు ప్రాంతాలకు రవాణా పరంగా అనువైన ప్రభుత్వ స్థలం, భవిష్యత్ విస్తరణ అవసరాలకు సరిపోయే ఏకైక ప్రభుత్వ స్థలం ఇదే అన్నారు. 10వ బటాలియన్, పోలీసు ఔట్ పోస్ట్ దగ్గరలో ఉన్నాయన్నారు. పోస్టఫీస్, బ్యాంకు ఎటిఎం రవాణా సౌకర్యాలు ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉండడం వల్లనే గత ప్రభుత్వం లో ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. అని ఎమ్మెల్యే అన్నారు కోర్టు నిర్మాణం జరిగితే కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమికి రక్షణ ఏర్పడి గద్వాలలో భవిష్యత్తు అభివృద్ధికి దోహదం ఏర్పడుతుంది ఆశభావం వ్యక్తం చేశారు.

## మెరుగైన వైద్య సేవలు కోసం కంటి అపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు

**గద్వాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కంటి ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు కంటి ఆపరేషన్ థియేటర్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడానికి ఆధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఈసౌకర్యం లభించడంవల్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ల కుండా,సమయం,ఖర్చు ఆదాఅవుతుందని, కంటి సమస్యలకు సంబంధించిన సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఈ సౌక



థియేటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ , ఎమ్మెల్యే

ర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్ కుమార్, ఏఈ రహీముద్దీన్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కమాలుద్దీన్ పూర్ గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఖిల్లాఘణపురం డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కమాలుద్దీన్ పూర్ గ్రామంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వంశీ వివాహ వేడుకల్లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామానికి కావాల్సిన అన్ని రకాల అభివృద్ధి పనులను మంజూరు చేయిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షబ్బీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి ,గంజాయి రమేష్ ,రామకృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి ,మున్నూరు జయకర్ ,దేవన్న ,ప్రకాష్ ,మాసయ్య గౌడ్, మునగళ్ల బాబు ,నవీన్ గౌస్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

## సిఆర్పిఎఫ్ ఉద్యోగానికి ఎంపికైన యువకుడు



**చిన్న చింతకుంట, డిసెంబరు 15 ప్రభాతవార్త:** నిరుపేద రైతు కుటుంబానికి చెందిన యువకుడు సిఆర్పిఎఫ్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.మండలంలోని ధమగ్నాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల శివ కుమార్ సి ఆర్ పి ఎఫ్ ఉద్యోగ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంపికయ్యాడు.ఆదివారం వాల్మీకి సంఘం నేతలు సిఆర్పిఎఫ్ ఉద్యోగాన్ని ఎంపికైన యువకుడు శివను శాలువాలతో సత్కరించారు.గ్రామీణ యువత చదువులో రాణించి ఉద్యోగాలను సాధించుకోవాలని, నేటి యువతకు శివ స్ఫూర్తిగా నిలుస్తారని వాల్మీకి సంఘ నేతలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నేతలు కనుమనూరు నరసింహ, హరికృష్ణ, పొర్ల వెంకటేష్, తిరుపతయ్య, గ్రామ వాల్మీకి సంఘం నేతలు పాల్గొన్నారు.

## నేటి నుండి పోచమ్మదేవత బ్రహ్మోత్సవాలు

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో సోమవారం నుండి గ్రామదేవత శ్రీ పోచమ్మదేవత నాభిశిల(బొడ్రాయి)వార్షిక భ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నెల 17 వరకు ఈ ఉత్సవాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా ఉత్సవాల మొదటి రోజు విఘ్నేశ్వరపూజ, పుణ్యహవచనం,పంచగవ్యస్థాపణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అలాగే 17న హోమాలు,రుద్రహోమం,మహాపూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.

## దేవరకద్రలో భక్తులకు మహాఅన్నదానం

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం అవరణలో భక్తులకు ఆదివారం మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్తానికులైన కొండ వెంకటేశ్వర్‌రెడ్డి,కొండ నాగిరెడ్డి,కొండ హన్మంత్‌రెడ్డిల అధ్వర్యంలో ఈ మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అన్నదానానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో అర్చకుడు సంజీవచారి,కొండ ప్రశాంత్‌రెడ్డిలతో పాటు కొండ సోదరులు,పట్టణప్రజలు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తకోటలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

**కొత్తకోట డిసెంబరు 15 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణంలో ఆదివారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుంత రమణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం రావడానికి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడని అయన సేవలను కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయోజ్,కృష్ణారెడ్డి, మేస్త్రి శ్రీను, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పెంటన్న యాదవ్, ఆర్యవైశ్య సభ్యులు శంకర్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో మారుమోగిన అయ్యప్ప శరణుఘోష

### - భక్తిపారవశ్యంతో తన్మయం చెందిన అయ్యప్పభక్తులు

### - గురుస్వామి మున్నూరు బాల్‌రాజ్ అధ్వర్యంలో పూజ

**దేవరకద్ర,డిసెంబరు15 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం అయ్యప్ప శరణుఘోష మారుమోగిపోయింది.స్థానిక చెన్నకేశవస్వామి దేవస్థానం సమీపంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు.శ్రీ పద్మనాభ గురుస్వామి దివ్యఆశిస్సులతో నారికేళి గురుస్వామి మున్నూరు బాల్‌రాజ్ అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.గురుస్వాములు గోపాలకృష్ణ,కరణంరాజుస్వామి సమక్షంలో ఈ పూజను కన్నులపండువలా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ధర్మశాస్త్రను వివిధ రకాల పూలతో అలంకరించి ఈ పూజకు శ్రీకారం



దేవరకద్రలో అయ్యప్పస్వామి పడిపూజకు హాజరైన అయ్యప్ప స్వాములు

చుట్టారు. అనంతరం 18 పడిమెట్లను కూడ వివిద రకాల పూలతో పాటు పండ్లతో అలంకరించి ఈ పూజను అశేశ భక్తజనావళి తిలకిస్తుండగా,అయ్యప్పభక్తుల హరినామశ్చరణల మద్య నిర్వహించారు. దీంతో పూజా ప్రాంత ంలో పవిత్రవాతావరణం నెలకొంది.

**అభిషేకప్రియుడికి వివిధ రకాల అభిషేకాలు..**

అయ్యప్పస్వామి పూజలో తేనె,పెరుగు, పంచామృతం,కుంకుమ, పసుపు,చక్కెర,పాలు ఈ విదంగా వివిద వస్తువులతో అభిషేకప్రియుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దీంతో శరణుఘోషతో పూజా ప్రాంతం మారుమోగిపోయింది. భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. స్వామి వారి దైవగీతాలు అలపిస్తూ అయ్యప్పస్వాములు పూజలో లీనమై తన్మయ ం చెందారు. పూజా మండపాన్ని శోభాయమానంగా అలంకరించారు. దీంతో భక్తులు ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.ఈపూజలో పట్టణానికి చెందిన అయ్యప్పస్వాములతో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.పూజ అనంతరం అయ్యప్పభక్తులకు అన్నసంతర్పణ(భిక్ష) కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పూలతో శివలింగం అలంకరణ..**

దేవరకద్రలో జరిగిన అయ్యప్పస్వామి పడిపూజలో శివలంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా శివలింగాన్ని రకరకాల పూలతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే స్వామి పూజా మండపాన్ని కూడ సరా ్వంగ సుందరంగా వివిధ రకాల పూలతో ముస్తాబుచేశారు. దీనికి వివిధ రకాల పూలను వాడారు.

## గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు
# ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి, పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్**

**నారాయణపేట టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఆదివారం గ్రూప్2 రాత పరీక్షలు మొదటి రోజు సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను, బందోబస్తు ఏర్పాట్లను, పరీక్ష సరళిని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ద్వారక హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూము కు


పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు ఎస్సై వెంకటేశ్వర్లు ఉన్నారు.

# కన్నుల పండుగగా పడమటి అంజన్న రథోత్సవం

**హాజరైన మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి**

**మక్తల్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం రథోత్సవం కన్నుల పండుగ సాగింది. రథోత్సవానికి తరలివచ్చిన అశేష జన వాహిని శరణు ఘోష నడుమ రథోత్సవం శోభాయమానంగా సాగింది. అంతకు ముందు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరితో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మక్తల్


స్వామివారిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యే

ప్రాంత ప్రజల ఆరాధ్య దైవమైన మక్తల్ పడమటి అంజన్న ఆలయాన్ని గతంలో ఎన్నడు లేని విధంగా త్వరలోనే అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని మంత్రి, ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకుముందు స్థానిక నల్లజానమ్మ ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, నాయకులు జి. బాలకృష్ణ రెడ్డి, జి.లక్ష్మారెడ్డి, బి. కొండయ్య, నరసింహగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పావని, వైస్ చైర్ పర్సన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో శ్యాంసుందర్ చారి, ధర్మకర్త ప్రాణేష్ చారి, నాయకులు గణేష్ కుమార్, రవికుమార్, బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీటి

**గద్వాల,డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-2 మొదటి సేషన్స్ పరీక్ష నేపధ్యంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ , జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ జూనియర్ కళాశాల, నవోదయ డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధుల లో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని


డిగ్రీ కళాశాలలో గ్రూప్-2 పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఏర్పాట్ల కల్పించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కల్వకుర్తి, డిసెంబరు 15 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని మెనోనైట్ బ్రదర్ అండ్ వర్కంటిన్ మెమోరియల్ ఎంబి చర్చ్‌లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు స్త్రీల కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో చర్చినీ శోభాయానంగా రంగురంగుల లైట్లతో అలంకరించారు. పాస్టర్, రెవరెండ్, జేబీ రాజు జ్యోతి పాస్టర్ అమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు క్రైస్తవ సోదరులు, ఎంబీ సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకుంటున్న దృశ్యం

యేసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు గీతాలాపనలు చేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను పాస్టర్ అమ్మ జ్యోతి, పాస్టర్ అమ్మ ఎంబి సంఘం చైర్మన్ జోహన్న ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శోభ, కవిత ,సుభాషిని, వైదూర్య స్వరాజ్యం, సుగుణమ్మ, పద్మ టీచర్, బాలమణి, పద్మ, ఇందిరా,శ్యామల, కరుణా, శారా ,సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# మా హయాంలో నూతన కార్యాలయం ఏర్పాటు

**సింగిల్ విండో డైరెక్టర్ తక్కెనపల్లి రాజు**



**రాజాపూర్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఉమ్మడి బాలానగర్ మండల ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని తమ హయాంలో ప్రారంభించడం చాలా సంతోషించదగ్గ విషయమని, ఇందుకు కృషి చేసిన స్థానిక శాసనస భ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డికి సింగిల్ విండో డైరెక్టర్ తక్కెనపల్లి రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాల పాటు కార్యాలయం సరిగ్గా లేనందున నూతన కార్యాలయ ఏర్పాటు పట్ల తాను సింగిల్ విండో డైరెక్టర్ గా కొనసాగుతున్న సమయంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఈ సందర్భంగా తక్కెనపల్లి రాజు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 2025కు
# ఎంపికైన జూలూరి రమేష్ బాబు

**కల్వకుర్తి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తమిళనాడు రాష్ట్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ వాసవి క్లబ్ ఐకాన్ కార్యక్రమంలో ఆదివారం కల్వకుర్తి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, సీనియర్ గోల్డెన్ స్టార్ కేసిజిఎఫ్ వాసవియన్ జూలురి రమేష్‌బాబును సీనియర్ ప్రెసిడెంట్ అడ్మినిస్ట్రేషన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 2025వ సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఐకాన్ కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించినట్లు ప్రమాణం స్వీకారం చేశారు. కల్వకుర్తి వాసవి క్లబ్ సభ్యులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా 108విఎ క్లబ్ సభ్యులు కల్వ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


2025కు ఎంపికైన జూలూరి రమేష్‌బాబు

# రెండు ప్రత్యేక రైళ్ళు నడపాలని వినతి

**మక్తల్ టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** మక్తల్ జాతర సందర్భంగా హైదరాబాద్ నుండి రెండు ప్రత్యేక రైళ్ల రోజు నడపాలని మహబూబ్‌నగర్ రైల్వే జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్‌తో తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం మాట్లాడుతూ పడమటి ఆంజనేయ స్వామి ఉత్సవాల సందర్భంగా రోజు రెండు డెమో రైలు నడపాలని ఫోన్లో మాట్లాడారు. తక్షణమే స్పందించిన మహబూబ్‌నగర్ జిల్లా రైల్వే అధికారి సికింద్రాబాద్ జోనల్ అధికారితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మక్తల్ స్టేషన్ మేనేజర్ రత్నేష్ తక్షణమే స్పందించి ప్రత్యేక రైలు వేయిస్తామని చెప్పినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం

**- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం - అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు - భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు**

**దేవరకద్ర,డిసెంబరు15 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భ గుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్బంగా పురోహితుల వేదమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.



మంగళసూత్రధారణ చేస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలక మండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి**

**నారాయణపేట టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** నారాయణపేట సమగ్ర శిక్షలో పనిచేస్తున్న రాష్ట్రంలోని దాదాపు 20,000 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు వివేకానంద పార్కు వద్ద చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ తరఫున నారాయణపేట జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, కోశాధికారి కిషోర్‌కుమార్ జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తపస్ తరఫున వారికి సంఘీభావం తెలియజేస్తూ నిరంతర పోరాటాల ద్వారానే ప్రభుత్వాలు ఉద్యోగుల ఉద్యోగుల సమస్యలను పట్టించుకోని పరిష్కారం చేస్తాయని ప్రతి ప్రభుత్వం ఉద్యోగులను ఏమార్చి మాయచేసి


మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి

ఎన్నికల ముందు మద్దతు పొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలను విస్మరిస్తున్నాయని గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వారికి రెగ్యులర్ ఉద్యోగులకు ఏ విధంగానైతే అన్ని రకాల అలవెన్సులతో కూడిన వేతన స్కేల్ ఇస్తున్నారో అదేవిధంగా వీరికి అందించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గత అక్టోబర్ 22 నుండి వివిధ స్థాయిలో నిరసన కార్యక్రమాలు రూపొందించి పోరాటం చేస్తుందని రాబోయే డిసెంబర్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష, మహా ధర్నా చేపట్టబోతున్నదని ఈ ధర్నాలో అన్ని రకాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తుందని,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వెన్నంటి ఉండి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డితో శాసనమండలిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై గళం వినిపించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# నేడు కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 15 ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు జరుగుచున్నందున నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు ఫిర్యాదులు తీసుకొని రావద్దని తెలియజేశారు.

# పడమటి అంజన్న స్వామి పరిధిలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి


పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** జిల్లా మక్తల్ పట్టణ శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రాణేష్ చారి చిట్టెం రామోహన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మక్తల్ టౌన్ అధ్యక్షులు చెట్ల చిన్న హనుమంతు, ఈశ్వర్ యాదవ్, జె. సాగర్ , కౌన్సిలర్ మోలాపా నరసింహగౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**ఇటిక్యాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ఇంద్ర ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లను మంజూరు చేసింది. అయితే ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజులకు గ్రామాలలో ప్రజాపాలన పేరు మీద అర్హులైన వారు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారి వివరాలను పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆన్లైన్లో నమోదు చేశారు. అలాంటివారి జాబితా ప్రభుత్వం పరిశీలించి జాబితా తయారుచేసి పేరు ఉన్న లబ్ధిదారుల వివరాలను ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఈనెల 9వ తేదీన ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రత్యేక యాప్ ద్వారా సర్వే ప్రారంభించారు. ఈ సర్వేను కొండేరు గ్రామంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ 2 గుడిసెల లబ్ధిదారుల వివరాలను


సర్వేను ప్రత్యేక యాప్ ద్వారా నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి

స్వయంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే ప్రారంభించడంతో సర్వర్ స్పీడ్ గా పని చేయకపోవడం అలాగే గ్రామాల్లో ఇంటర్నెట్ సమస్యల వల్ల లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసేందుకు ఇబ్బందులు తలెత్తాయి. అయితే గ్రూప్ 2 పరీక్షలు కొనసాగుతుండగా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిలిచిపోయినట్లు ఎంపీడీవో తెలిపారు.అలాగే ఉమ్మడి ఇటిక్యాల మండలంలో ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మండ్ల కోసం 11 వేల 204 దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు అవ్వగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఉమ్మడి మండలంలో 418 దాకా పంచాయతీ కార్యదర్శులు ఆన్లైన్లో నమోదు చేసినట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ తెలిపారు. మంగళవారం నుండి పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మండ్ల కోసం ఆన్లైన్లో నమోదైన దరఖాస్తులు 1 లక్ష 46 వేల 832 దరఖాస్తులు నమోదు అయ్యాయి.

# అయ్యప్ప మహా పడిపూజలో మాజీ ఎమ్మెల్యే


పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త :** దేవరకద్రలో ఆదివారం జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానికుడైన నారికేళి గురుస్వామి మున్నూరు బాలరాజ్ ఆధ్వర్యంలో ఈ పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అలాగే వచ్చిన ఆహుతులను కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కురువ కెంగూరి రమా శ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ రెడ్డి,మాజీ అధ్యక్షుడు కురువ కెంగూరి శ్రీకాంత్ యాదవ్, నాయకులు కొండ భాస్కర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, దొబ్బలి ఆంజనేయులు, ఉప్పరి సత్యం, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, లాల్‌కోట కెంగూరి అంజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్. అవుట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**



**ఇటిక్యాల, డిసెంబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో ఏళ్ళు గా వైద్య ఆరోగ్యశాఖలో గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 2 వ ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు అవుట్‌సోర్సింగ్ ఏఎన్ఎంలకు ప్రభుత్వం న్యాయం చేసి వారిని రెగ్యులరైజేషన్ చేయాలని. అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాలో వారి సేవలు ఎంతో అమూల్యమైనవని వారి జీవితాలను ఫణంగా పెట్టి కరోనా సమయాలలో వారు పని చేసారని 15 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు రాష్ట్ర ప్రభుత్వాలకు సేవలందిస్తున్నారని అలాంటి ఏఎన్ఎమ్ లను రెగ్యులర్ చెయ్యాలనీ కొత్త పోస్టుల్లో ఉద్యోగాలు రాని వారికి పే స్కేల్ వర్తిపచెయ్యాలని అర్హత పరీక్ష రాసిన వారికి నియామకాల్లో 50 వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. హెల్త్ కార్డులు ఇవ్వాలని ఎటువంటి రాత పరీక్ష లేకుండా వీరిని రెగ్యులర్ చెయ్యాలనీ, జనాభా ప్రాతపదికన సబ్ సెంటరు ఏర్పాటుచేయాలని గత ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్య పరిష్కారానికి వేసిన త్రిసభ్య కమిటీ ద్వారా న్యాయ పరమైన చిక్కులు తొలగించి వీరిని రెగ్యులర్ చెయ్యాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం పై త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి కాంటాక్ట్, ఈసీ, ఔట్సోర్సింగ్, ఏఎన్ఎం ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోతున్నట్లు ,సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ వివరించారు.

# కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్**

**కొత్తకోట డిసెంబరు 15 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా అందరం కలిసికట్టుగా పోరాడుదాం అని తెలంగాణ ప్రగతి శిలా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి పిఅరుణ్‌కుమార్ అన్నారు.ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ప్రగతి శిలా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ వనపర్తిజిల్లా 3వ మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదుట్ల కురుమయ్య అధ్యక్షత వహించగా ముఖ్యతిథులుగా అరుణ్ హాజరై మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటలు పని చేయాలని నిబంధన తీసుకురావడం అంటే కార్మికుల చేత వెట్టి చేయించడం తప్ప మరొకటి కాదన్నారు. కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు, హైకోర్టు చెప్పిన అమలు చేయడం లేదని ఆరోపించారు. చట్టాలను సవరించి నాలుగు కోడ్ లు చేయడం సరి కాదన్నారు.కార్మికులంతా ఈ విధానానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గ్రామాలు శుభ్రంగా ఉన్నాయి.అంటే గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న పనివల్లనే అన్నారు.అటువంటి కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ఎన్ని స్పెషల్ కార్యక్రమాలు పెట్టిన గ్రామాలలో ముందు వరసలో ఉండి స్పెషల్ ప్రోగ్రాములు నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి అవార్డులు రివార్డులు వస్తున్నాయి కానీ కార్మికుల స్థితిగతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కురుమయ్య, కార్యదర్శిగా బోయిన్పల్లి గణేష్ నాతో పాటు 32 మందితో కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్,కోశాధికారి రాజు,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్‌యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి గణేష్,మండల, జిల్లా నాయకులు కరీం, బొజ్జన్న, రాజు, ఆభిశాలి, గట్టమ్మ, దేవమ్మ, నాగమ్మ రామచంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు అరుణ్

# రేపు చలో హైదరాబాద్

**మహబూబ్‌నగర్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం 17న జరగబోతుందని, జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులు శానిటేషన్ వర్కర్స్, వాటర్ మెన్స్, లైన్మెన్సు, కారో బార్లు, బిల్ కలెక్టర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం.వెంకటేష్ గౌడ్లు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానంగా గ్రామపంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. 18 వేల తక్షణము ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు అమలుపరచాలని, అంత్యక్రియలకు రూ.30,000 చెల్లించాలని, అధికారులు ప్రజాప్రతినిధులు కార్మికులపై వేధింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందరికీ ఐడెంటి కార్డులు, డ్రస్సులు సబ్బులు ,చెప్పులు తదితర సామాగ్రి అందించాలని, పెండింగ్లో ఉన్న మూడు, నాలుగు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కేటగిరీలు వారిగా వారికి వేతనాలు చెల్లించాలని, తదితర డిమాండ్లతో జరిగే చలో హైదరాబాదును జయప్రదం చేయాలని కురుమూర్తి, వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన కోర్టు నిర్మాణం కొరకు ఎమ్మెల్యేని, జిల్లా కలెక్టర్‌ని కలిసిన న్యాయవాదులు

**గద్వాల డిసెంబరు 15 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనకోర్టు నిర్మాణం ఏర్పాటుకొరకు ఎమ్మెల్యేతో కలిసి మాట్లాడి,వినతి పత్రము అందజేయడం జరిగింది.అదేవిధంగా జిల్లాకలెక్టర్ కార్యాలయం నందు జిల్లాకలెక్టర్ బి.యం సంతోష్‌కి ఎమ్మెల్యే సమక్షంలో కలవడం జరిగింది. నూతనకోర్టు నిర్మాణం ఏర్పాటుకొరకు స్థలంలో కేటాయించాలని కలెక్టర్‌కి వినతి పత్రము అందజేశారు. అనంతరం న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యే అనంతపురం శివారులో స్థలాన్ని పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్‌రెడ్డి, న్యాయవాదులు వేంకటాద్రి రెడ్డి, మనోహర్, శ్రీధర్, షఫీ, రఘురామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ,కలెక్టర్‌లను కలిసిన న్యాయవాదులు

## పార పట్టి..చెత్త ఎత్తి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**



శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, గత పది సంవత్సరాలుగా ఎవరికి చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం జరగలేదని మా దృష్టికి తెచ్చారని అందుకే మేము మా నాయకులు కార్యకర్తలు అందరం కలిసి ఇక్కడ ఉన్నటువంటి చీదును తొలగించేందుకు శ్రమదానం కార్యక్రమం చేస్తున్నామని ఆయన తెలిపారు. రాజకీయ నాయకులంటే ప్రజలను ఇబ్బందులు పెట్టడం, వారి ఆస్తులు గుంజుకోవడం, భయభ్రాంతులకు గురి చేయడం కాదని, మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే మేము నాయకులం కాదు సేవకులం అని ఉద్ఘాటించారని ఆయన గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మహబూబ్‌నగర్ బిఈడి కళాశాలలో మరుగుదొడ్లను ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేసుకొన్నామని ఆయన చెప్పారు. ఈరోజు రామిరెడ్డి గూడెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాల ప్రాంగణంలో చిన్నారులకు మంచి అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే వారు మంచిగా చదువుకొంటారని శ్రమదానం చేపట్టామన్నారు. మహబూబ్‌నగర్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ, రాష్ట్రానికి ఉదాహరణగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ప్రతి ఆదివారం ఏదో ఒక సామాజిక సేవ కార్యక్రమాలు మా నాయకులు కార్యకర్తలు నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ప్రిన్సిపాల్ వాణిశ్రీ , కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం మెరుగైన వసతులు

**పేజీ తరువాయి భాగం..**



విద్యారినీలతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

చదువుకొని అభివృద్ధిలో వారు కూడా భాగ్యస్వామ్యులు కావాలని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. కేజీబీవీ లలో త్వరలోనే కాస్మోటిక్ చార్జీలపై కూడా ఎంపీ మల్లు రవి కేంద్ర విద్యా శాఖ మంత్రి తో ఈ విషయంపై చర్చిస్తారని తెలిపారు. సమస్యలను తన దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్,పిసిసి డెలిగేట్ మెంబర్ తైలం శంకర్ ప్రసాద్,మాజీఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, కౌన్సిలర్ నక్క రాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలి

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించి ప్రతిభ చాటాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీబీఎం కళాశాల క్రీడా మైదానంలో నాగర్‌కర్నూల్ జిల్లా జూనియర్ బాలుర మరియు బాలికలకబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.జనార్దన్‌రెడ్డి స్థానిక ఎస్సై మాధవరెడ్డి, డివైస్ ఓ సీతారాంనాయక్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. క్రీడాకారుల ఎంపికలో 78 మంది బాలురు, 65 మంది బాలికలు పాల్గొన్నారు. 18 మంది బాలురును, 18 మంది బాలికలను క్యాంపుకు ఎంపిక చేశారు. వారం రోజులు జరిగే ఈ క్యాంపులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఎంపికైన బాలురు ఈనెల27 తేదీ నుండి 30వ తేదీ వరకు జనగామలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారు. బాలికలు హైదరాబాదులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సెంటర్‌లో జరిగే కబడ్డీ చాంపియన్ షిప్ లో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రకాష్, రమేష్, మోహన్‌లాల్, భారతి, కబడ్డీ కోచ్ గణేష్, వ్యాయామ ఉపాధ్యాయులు వినయ్ కుమార్ గౌడ్, సరస్వతి బాల శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ పరీక్షలను పక్కాగా నిర్వహించాలి

**రాష్ట్ర కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి**



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఓపెన్ ఇంటర్ పరీక్షలను పక్కాగా నిర్వహించాలని ఓపెన్ ఇంటర్ పరీక్షల రాష్ట్ర కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్ సెంటర్‌ని రాష్ట్ర కోఆర్డినేటర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులతో మాట్లాడుతూ ఓపెన్ ఇంటర్ విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. ఎంతోమంది ఉన్నత అధికారులు ఓపెన్ ఇంటర్ ద్వారా గ్రూప్-1 ,గ్రూప్-2 అధికారుల స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఓపెన్ ఇంటర్ తరగతులను చక్కగా హాజరై మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బుక్స్ పంపిణీ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఓపెన్ ఇంటర్ కోఆర్డినేటర్ రమకాంత్ పని విధానాన్ని ఓపెన్ ఇంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సదానందం గౌడ్, ఫిజిక్స్ శ్రీనివాస్, లక్ష్మికాంత్ సాగర్, లక్ష్మయ్య మొదలగు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 మొదటి రోజు ప్రశాంతం



పరీక్ష కేంద్రాల దగ్గర గస్తీ కాస్తున్న పోలీసులు

**కొత్తకోట డిసెంబరు 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నా గ్రూప్-2 పరీక్షలు కొత్తకోటలో మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. కొత్తకోటలోని నివేదిత డిగ్రీ కళాశాలలో 360 కి గాను 184 మంది హాజరుకాగ 176 మంది గైర్హాజర్ అయ్యారు, ఇంటర్ కళాశాలలో 360 కి గాను 179 మంది హాజరుకాగ, 181 మంది గైర్హాజర్ అయ్యారు. ప్రతిభ జూనియర్ కళాశాలలో 240 గాను, 105 మంది హాజరుకాగ, 135 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. భారతి విద్యా మందిర్ పాఠశాలలో 240 మందికి గాను, 125 మంది హాజరు కాగ, 115 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. ఉషోదయ హై స్కూల్ లో 238 మందికి గాను, 83 మంది హాజరు కాగ, 155 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. బెస్ట్ గ్రామర్ హై స్కూల్ లో 240 మంది విద్యార్థులకు గాను, 120 మంది హాజరు అవ్వగా 120 మంది గైర్హాజర్ అయ్యారు. పరీక్షల కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఎస్సై మంజునాథ్ రెడ్డి చేపట్టారు. పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేశారు.

## భక్తులకు అన్నదానం

**నారాయణపేటటౌన్, డిసెంబరు15 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం మల్ రెడ్డిపల్లిలో ఆదివారం ఈశ్వరి దేవి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా ఆలయానికి నూతన ద్వారం ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించిముశ్రీఫా పద్మ మాణిక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా లో ఈ నెల 16న సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో అధికారులందరు పరీక్ష విధులకు హాజరు కావడం తో ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రాకూడదని విజ్ఞప్తి చేశారు.

## పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

**మక్తల్ టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని పడమటి ఆంజనేయస్వామిని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ ఆదివారం దర్శించుకున్నారు. పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగే రథోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరు కాగా, మక్తల్ మినీ ట్యాంక్ బండ్ వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంత్రి కొండా సురేఖకు పుష్పగుచ్చాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి స్థానిక నల్లజానమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్ల జానమ్మ దైవ శక్తిని, ఆలయ ప్రాముఖ్యతను మంత్రికి వివరించారు. ఆ తర్వాత పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి మంత్రి చేరుకోగా ఆలయ అర్చకులు మంత్రికి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పడమటి ఆంజనేయస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి, ఎమ్మెల్యేకు



మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో సత్కరించి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. కాగా మంత్రి పర్యటన సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య నేతృత్వంలో మక్తల్ పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 70 సంవత్సరాల చరిత్రలో పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి మంత్రి క్యాబినెట్ హోదా కలిగిన కొండా సురేఖ పాల్గొన్నారు. అంతకుముందు నల్లజానమ్మ గుడి



మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

దగ్గర పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక ఎమ్మెల్యే శ్రీహరి, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్తల్ టౌన్ అధ్యక్షులు ఏ.రవికుమార్, మక్తల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్, గొల్లపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

**- అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారు**

**- స్వామివారిని దర్శించుకొని తరించిన భక్తులు**

**దేవరకద్ర, డిసెంబరు15 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర



స్వామి వారికి హారతి ఇస్తున్న మధుసూధన్‌కుమార్

పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం గర్వకారణం:మాజీ సర్పంచ్

**కల్వకుర్తి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని కల్వకుర్తి మా జీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్ట ణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభను వెలికి తీయటానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. క్రీడా రంగంలో ముందుకెళ్లేందుకు ఇలాంటి పోటీల ద్వారా వారికి కావాల్సిన ప్రోత్సాహం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందినవార ని, స్వయానా ఆయన ఫుట్‌బాల్ ప్లేయర్ కావడంతో క్రీడలకు ఎంతో ప్రో త్సాహం ఇస్తున్నారని తెలిపారు. ఈ క్రాస్ కంట్రీ అథెటిక్స్ ఎంపికలకు జిల్లా నలుమూలన నుండి దాదాపు 150 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటారు. క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి రామ్ రెడ్డి, షానవాజ్ కాంగ్రెస్ నాయకులు కటిక రామస్వామి,



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

అథెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు, సంయుక్త కార్యదర్శులు పరుశురాముడు మరియు అంజయ్య, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి యాదవ్, పీడిలు బాలయ్య, జగన్, ఆంజనేయులు,అంజి, రాజేందర్ మల్లేష్, కృష్ణ ,ఝాన్సీ ,జ్యోత్స్న,రాజు, పరుశురాము, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్షల విధుల లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఈ ప్రకటనలో తెలిపారు.

**ఈ నెల 18న దామరగిద్దలో**

## అయ్యప్ప స్వామి మహాపూజ

**నారాయణపేట టౌన్, డిసెంబరు 15 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో ఈనెల 18 వ తేది బుధవారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి దామరగిద్ద శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి 21వ మహా పడిపూజ భవాని మాత దేవాలయం ప్రాంగణంలో నిర్వహించినట్లు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం బసవేశ్వర దేవాలయం నుండి కలశం ఊరేగింపు అనంతరం పూజ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. తదుపరి తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఉద్యోగస్తులందరినీ కాపాడుకుంటాం...

**నాడు మీకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్..**

**నేడు మీ సమస్యలను పరిష్కరించేది కాంగ్రెస్సే**

**వనపర్తి టౌన్ డిసెంబరు 15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల ధర్నా శిబిరాన్ని ఆదివారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి సందర్శించి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గతంలో మీకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని నేడు ఆ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి మీకు న్యాయం చేసేది కూడా కాంగ్రెస్ పార్టీయేనని వారు వివరించారు. గత ప్రభుత్వంలో ధర్నా చౌక్లను ఎత్తివేసి ధర్నా చేసే వారిని అక్రమ అరెస్టులు చేసి నాన్న ఇబ్బందులకు గురి చేశారని నేడు కాంగ్రెస్ ధర్నాచౌకుల వద్దకే వెళ్లి వారి సమస్యను అడిగి తెలుసుకుంటుందని ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని వారన్నారు. ప్రభుత్వంలో ఉండి విధులను విస్మరించి ఇలా ధర్నాలు చేయడం ద్వారా ఉపయోగం లేదని మన పిల్లలకు అందించే విద్యాబుద్ధులను అందించకుండా వారిని నష్టపరిచిన వారమవుతావని సమస్యల పరిష్కారానికి నేరుగా ధర్నాలు చేయడం మీలాంటి ఉపాధ్యాయులకు సరిపోదని వారు పేర్కొన్నారు. మీ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే



సర్వ శిక్ష అభియాన్

ఉద్యోగస్తుల ధర్నాలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎంపి, ఎమ్మెల్యే ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఏదైనా ధర్నా చేపట్టే ముందు ప్రభుత్వానికి ముందస్తు సమాచారం అందించాలని గత పది సంవత్సరాల సమస్యలు పరిష్కరించేందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని నాటి మాదిరి నేడు ధర్నాలు చేయడం సబబు కాదని వారు వారించారు. వీలైనంత త్వరగా మీ సమస్యను పరిష్కరిస్తామని వారు ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో నూతన బసవన్న చౌరస్తాను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎద్దుల బండి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే**



బసవన్న సర్కిల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కౌన్సిలర్స్

**గద్వాల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో నూతనంగా నిర్మాణమైన బసవన్న చౌరస్తా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. బీరెల్లి చౌరస్తా బదులు నేటి నుండి ఈ ప్రాంతాన్ని శ్రీ బసవన్న చౌరస్తాగా నామకంఇం చేశారు. ఎమ్మెల్యేకి వార్డ్ కౌన్సిలర్ లక్ష్మినరస మ్మ ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే కి ఘనంగా ఎద్దుల బండ్ల పై ర్యాలీగా బసవన్న చౌరస్తా వరకు స్వాగతం పలికారు. బసవన్న చౌరస్తాను వ్యవసాయాన్ని ప్రతిబింబించే విధంగా ఎద్దులు, నాగలి, రైతును ఎమ్మెల్యే ఆవిష్కరణ చేశారు. వార్డులో జరిగిన అభివృద్ధి సంబంధించిన ఫోటో గ్యాలరీని ,ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా 2 వ వార్డ్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఈ వార్డులో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు ప్రధానంగా నీటి సమస్య డ్రైనేజీ సమస్య, విద్యుత్ సమస్య వంటి సమస్యలతో ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనాన్ని కొనసాగిస్తు ఉంటే మార్పును తీసుకువచ్చి అబివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత ఎమ్మెల్యే కి దక్కుతుందన్నారు. నేను మున్సిపాలిటీ కౌన్సిలర్ గా ఎన్నికైన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్యలను పరిష్కరించడం జరిగింది అదేవిధంగా, ఎమ్మెల్యే సహకారంతో వార్డులోని ప్రజలకు నీటి సమస్యను లేకుండా చేయాలని మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.అదే విధంగా వార్డులో విద్యుత్ సమస్యలను కూడా ఎమ్మెల్యే సహకారంతో నాలుగు ట్రాన్స్ఫారాలు, వీధి దీపాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఎమ్మెల్యే సహకారంతో వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు నిర్మాణంలో కొంతమేరకు పూర్తి చేసుకోవడం జరిగింది. ఇంకా కొన్ని ప్రధాన రోడ్డులలో వేడల్పులు చేసే వాటిని కూడా త్వరలో ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేసుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా వార్డును అభివృద్ధి చేసుకునే విధంగా ఎమ్మెల్యే సహకారంతో భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు డిసెంబరు 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం పెబ్బేర్ నందు ఆదివారం రోజు 13వ మహాపడి పూజ మహోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆదివారం రోజు ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం పెబ్బేరు పట్టణ పురవీధుల గుండా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో భజన కీర్తనలతో శోభాయాత్ర లో భాగంగా స్థానిక సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నందు అయ్యప్ప స్వామి పెటైతల్లి(నాట్యం) సంబరాలు చేసి ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం బీచుపల్లి కృష్ణా నది తీరాన కృష్ణ పరాట్ (స్వామి వారికి స్నానం) చేసి



మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



అయ్యప్ప స్వామి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

కృష్ణమ్మకు, ఉత్సవ విగ్రహానికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు .మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ సాయంత్రం 6 గంటల 30 నిమిషాల నుండి అయ్యప్ప స్వామి దేవాలయం నందు 13వ వార్షికోత్సవ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి వ్యవస్థాపకులు రాజేష్ పాండే గురుస్వామి చేతుల మీదుగా మహా పడిపూజలు 18 మెట్లకు ఒక్కొక్క మెట్టుకు, 18 కలుష్యాలతో తాంత్రియ యంత్ర మంత్రాలతో 18 మంది దేవతలను ఆహ్వానించి అంగరంగ వైభవంగా పడిపూజ మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్త బృందం, పట్టణ ప్రముఖులు ,భక్తులు ,నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.